This Question Paper contains 4 Printed Pages.

**02T(A)**

# TELUGU, Paper-II

*(First language)*

**Parts A and B**

**Time : 2 hours 45 min.]** **[Maximum Marks : 40**

సూచనలు:

(1) ఈ ప్రశ్నపత్రంలో **Part-A, Part-B** అనే విభాగాలుంటాయి.

(2) **Part-A** రెండు సెక్షన్‌లుగా ఉంటుంది. **Part-A** కు సమాధాన పత్రంలో **Part-B** కు ప్రశ్నపత్రంలోనే సమాధానాలు రాయాలి.

(3) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయాలి. వ్యాసరూప ప్రశ్నలకు మాత్రమే అంతర్గత ఎంపిక (Internal choice) ఉంటుంది.

(4) మొదటి **15** ని॥ ప్రశ్నపత్రం చదవడానికి, మిగిలిన **2.30** ని॥ సమాధానాలు రాయడానికి కేటాయించాలి.

---

## Part - A

***Time : 2 Hours*** ***Marks : 30***

**I.** ఆవగాహన – ప్రతిస్పందన **(12 మార్కులు)**

**(అ) 1.** ఈ క్రింది వాక్యాలను సంఘటనా క్రమంలో రాయండి. **4×1=4**

అ. మారీచుడు బంగారులేడిగా మారి శ్రీరాముని ఆశ్రమ ప్రాంతంలో తిరుగుతున్నాడు.

ఆ. భరతుని అభ్యర్థన మేరకు శ్రీరాముడు పాదుకలను అనుగ్రహించాడు.

ఇ. హనుమంతుడు తాను శ్రీరామ దూతనని సీతకు చెప్పుకున్నాడు.

ఈ. కిష్కింధకు రాజుగా సుగ్రీవుడు, యువరాజుగా అంగదుడు పట్టాభిషిక్తులయారు.

**(ఆ)** ఈ క్రింది పద్యమును చదవండి. ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి. **4×1=4**

ఎప్పుడు తప్పులు వెదకెడు
సప్పురుషుని గొల్వగూడదది యెట్లన్నన్
సర్పంబు పడగనీడను
గప్ప వసించిన విధంబు గదరా సుమతీ!

**ప్రశ్నలు:**

2. ఈ పద్యమునకు మకుటం ఏది?

3. ఎవరిని కొలవకూడదు?

4. పద్యంలో కప్ప ఎవరి నీడలో ఉన్నట్లు చెప్పారు?

5. పై పద్యానికి శీర్షిక పెట్టండి.

**(ఇ)** ఈ క్రింది పేరాను చదివి, ప్రశ్నలకు తగిన సమాధానాలు రాయండి. **$4\times\frac{1}{2}=2$**

పొదుపు మానవ జీవితానికి అత్యవసరము. పొదుపు లేని మానవుడు దారం తెగిన గాలిపటం వంటివాడు. పొదుపు చేయకుండా అడ్డుపడే వాటిల్లో అతి ముఖ్యమైనవి కోరికలు. ఇవి మానవుణ్ణి మానసికంగా బలహీనుణ్ణి చేస్తాయి. ధనం, జలం, భాషణం మొదలగు వాటిలో పొదుపు పాటించడం ద్వారా అభివృద్ధిని సాధించవచ్చు. పొదుపును నిర్లక్ష్యం చేస్తే అప్పులు చేయక తప్పదు. అప్పు చేయడం వలన మనం వ్యక్తిత్వాన్ని కోల్పోతాము.

**ప్రశ్నలు:**

6. పొదుపులేని మానవుణ్ణి దేనితో పోల్చారు?

7. అప్పు చేయడం వలన దేనిని కోల్పోతాము?

8. ఏయే విషయాల్లో పొదుపు పాటించాలి?

9. పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి.

**(ఈ)** ఈ దిగువ సంభాషణను చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి. **4×½=2**

పావురం : అసలు అడవులను నాశనం చేయడం వల్లనే వర్షాలు కురవడం లేదు. పంటలు పండడం లేదు. ఎటు చూసినా కరువు. తిండికీ, నీటికీ అన్నిటికీ కరవే.

కాకి : ఎక్కడ చూసినా కరవే కాదు, కాలుష్యం కూడా పెరిగింది.

పావురం : జనం పెరగడం వల్లనే ఈ కాలుష్యం, కరువు అన్నీ వస్తున్నాయి. వీటివల్లే రోగాలు కూడా వస్తున్నాయి.

నక్క : కొందరు చేసిన ద్రోహానికి అందరూ శిక్ష అనుభవిస్తున్నారు.

మనిషి: అలా అనకూడదు. మంచిది కాదు. ప్రకృతిని, అడవులను సంరక్షించుకోవాలి. పర్యావరణ - పరిరక్షణ అందరి బాధ్యత.

**ప్రశ్నలు:**

**10.** వర్షాలు ఎందుకు కురవడం లేదు?

**11.** రోగాలు ఎందువల్ల వస్తున్నాయి?

**12.** ఇందులోని నినాదం రాయండి.

**13.** పై సంభాషణను అనుసరించి ఒక ప్రశ్న తయారు చేయండి.

**II. వ్యక్తీకరణ - సృజనాత్మకత** (**18** మార్కులు)

(అ) ఈ క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి. **2×2=4**

**14.** భరతుని పాత్ర స్వభావాన్ని రాయండి.

**15.** "ఏ దేశంలోనైనా భార్య దొరకవచ్చు, బంధువులు దొరకవచ్చు, కాని లక్ష్మణుని వంటి తమ్ముడు దొరకడు." అన్న శ్రీరాముని మాటలను బట్టి మీరేం గ్రహించారు?

(ఆ) ఈ క్రింది ప్రశ్నలకు పది, పన్నెండు వాక్యాలలో సమాధానాలు రాయండి. 1×4=4

16. శ్రీరామ సుగ్రీవుల మైత్రి జరిగిన తీరును వివరించండి.

లేదా

"రామాయణం భారతీయులకు ఒక ఆచరణీయ గ్రంథం" వివరించండి.

(ఇ) ఏవేని **రెండు** ప్రశ్నలకు పది వాక్యాలకు తగ్గకుండా సమాధానాలు రాయండి.
ప్రతి భాగము నుండి ఒక్క ప్రశ్న తప్పనిసరిగా రాయాలి. 2×5=10

17. పల్లెటూరులోని ప్రకృతి అందాలను, మానవ సంబంధాలను వివరిస్తూ మీ మిత్రుడు/మిత్రురాలికి ఒక లేఖ రాయండి.

లేదా

స్త్రీలను గౌరవించడాన్ని ప్రోత్సహిస్తూ పది సూక్తులు రాయండి.

18. మరుగుదొడ్లు నిర్మించి, వినియోగించాలని కోరుతూ ఒక కరపత్రం రాయండి.

లేదా

మీకు నచ్చిన సన్నివేశాన్ని లేదా ప్రకృతి దృశ్యాన్ని వర్ణిస్తూ వ్యాసం రాయండి.

This Question Paper contains 4 Printed Pages.

**02T(B)**

# TELUGU, Paper-II

*(First language)*

**Parts A and B**

**Time : 2 hours 45 min.]** **[Maximum Marks : 40**

**సూచనలు:**

1. ఇవ్వబడిన ప్రశ్నలకు తగిన సమాధానములు బ్రాకెట్లలో గుర్తించండి.
2. **Part-B** కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నాపత్రంలోనే రాసి, **Part-A** సమాధాన పత్రానికి జతచేసి ఇవ్వవలెను.

---

## Part - B

***Time : 30 minutes*** ***Marks : 10***

**III. భాషాంశాలు (పదజాలం – వ్యాకరణాంశాలు)** (10 మార్కులు)

**ఈ క్రింది ప్రశ్నలలో సరియైన సమాధానాన్ని ఎన్నుకొని, బ్రాకెట్లలో ఆ జవాబును సూచించే అక్షరాన్ని రాయండి.** $20 \times \frac{1}{2} = 10$

**1.** వనితా రత్నంబులీ భవ్య హైందవ భూజంగమ పుణ్యదేవతలు. [ ]

(ఈ వాక్యానికి ఆధునిక వచనాన్ని గుర్తించండి.)

(A) స్త్రీ రత్నాలు ఈ గొప్ప హైందవ భూమిపై తిరిగే పుణ్యదేవతలు.

(B) స్త్రీలు ఈ హిందూ భూమిపై సంచరించే పుణ్యదేవతలు కారు.

(C) స్త్రీ రత్నాలు హైందవ భూమిపై తిరిగే జంగమదేవతలా?

(D) హిందూ భూమిపై తిరిగే స్త్రీలు పుణ్యదేవతలు కావచ్చును.

**2.** పరధనాపహరణము కంటె దిరియుట మంచిది. [ ]

(ఈ వాక్యానికి ఆధునిక వచనాన్ని గుర్తించండి.)

(A) ఇతరుల డబ్బు దొంగతనం చేయకూడదు.

(B) పరుల సొమ్ము దొంగిలించడం కంటె బిచ్చమెత్తుకోవడం మంచిది.

(C) ఇతరుల సొమ్ము దొంగిలించకుండా అడుక్కోవాలి.

(D) పరుల నగదు అడిగి తీసుకోవడం మంచిది.

3. శివాజీ యవనదేశ స్త్రీని తల్లిగా భావించాడు. [ ]
(దీనికి కర్మణి వాక్యం గుర్తించండి.)
(A) శివాజీ యవన స్త్రీని తల్లిగా భావించలేదు.
(B) శివాజీచే యవన దేశ స్త్రీ తల్లిగా భావించబడలేదు.
(C) శివాజీచే యవన దేశ స్త్రీ తల్లిగా భావించబడింది.
(D) యవన దెశ స్త్రీచే శివాజీ తల్లిగా భావించబడింది.

4. బౌద్ధ భిక్షువులచే వేలాది దీపాలు వెలిగించబడ్డాయి. [ ]
(దీనికి కర్తరి వాక్యం గుర్తించండి.)
(A) బౌద్ధ భిక్షువులు వేలాది దీపాలను వెలిగించారు.
(B) బౌద్ధ భిక్షువులు వేలాది దీపాలను వెలిగించలేదు.
(C) వేలాది దీపాలు బౌద్ధ భిక్షువులచే వెలిగించారు.
(D) బౌద్ధ భిక్షువులు వేలాది దీపాలను వెలిగిస్తారు.

5. "నాకు ఎగరడం తెలుసును" అని చిత్రగ్రీవం అన్నది. [ ]
(దీనికి పరోక్ష కథనం గుర్తించండి.)
(A) 'నాకు తెలుసును ఎగరడం' అని చిత్రగ్రీవం అన్నది.
(B) 'నాకు తెలియదు ఎగరడం' అని చిత్రగ్రీవం అన్నది.
(C) తనకు ఎగరడం తెలుసునని చిత్రగ్రీవం అన్నది.
(D) తనకు ఎగరడం తెలుసునని చిత్రగ్రీవం అనలేదు.

6. తనకు అమరావతి నిర్మాణం ముఖ్యమని ముఖ్యమంత్రి అన్నాడు. [ ]
(దీనికి ప్రత్యక్ష కథనం గుర్తించండి.)
(A) "నాకు అమరావతి నిర్మాణం ముఖ్యము" అని ముఖ్యమంత్రి అన్నాడు.
(B) "మీకు అమరావతి నిర్మాణం ముఖ్యము" అని ముఖ్యమంత్రి అన్నాడు.
(C) అమరావతి నిర్మాణం వారికి ముఖ్యమని ముఖ్యమంత్రి అన్నాడు.
(D) ముఖ్యమంత్రి అన్నాడు "తమకు అమరావతి నిర్మాణం అవసరం."

7. గోరంత దీపాలు కొండంత వెలుగు నిస్తాయి. [ ]
(దీనికి వ్యతిరేకార్థక వాక్యాన్ని గుర్తించండి.)
(A) గోరంత దీపాలు కొండంత వెలుగు నివ్వవు.
(B) గోరంత దీపాలు కొండంత వెలుగు నివ్వవచ్చు.
(C) గోరంత దీపాలు కొండంత వెలుగు ఇవ్వగలవు.
(D) గోరంత దీపాలు కొండంత వెలుగు ఇవ్వకపోవచ్చు.

8. కవిత టి.వి. చూస్తూ, పాటలు వింటోంది. [ ]
(ఇది ఏ రకమయిన వాక్యమో గుర్తించండి.)
(A) క్త్వార్థకం
(B) శత్రర్థకం
(C) చేదర్థకం
(D) అప్యర్థకం

9. వృద్ధుని చేత బాలుడు రక్షింపబడెను. [ ]
(ఇది ఏ రకమైన వాక్యమో గుర్తించండి.)
(A) సామాన్య
(B) సంయుక్త
(C) కర్తరి
(D) కర్మణి

10. ఈ సంవత్సరం వర్షాలు కురుస్తాయో, కురవవో [ ]
(ఇది ఏ రకమయిన వాక్యమో గుర్తించండి.)
(A) సందేహార్థకం
(B) ఆశ్చర్యార్థకం
(C) నిశ్చయార్థకం
(D) నిషేధార్థకం

11. స్త్రీలను అవమానించవద్దు. [ ]
(ఏ రకమయిన వాక్యమో గుర్తించండి.)
(A) విధ్యర్థకం
(B) అప్యర్థకం
(C) నిషేధార్థకం
(D) ప్రశ్నార్థకం

12. సత్యాన్నే పలుకు, ధర్మాన్నే ఆచరించు. [ ]
(ఇది ఏ రకమయిన వాక్యమో గుర్తించండి.)
(A) నిషేధార్థకం
(B) విధ్యర్థకం
(C) నిశ్చయార్థకం
(D) ప్రశ్నార్థకం

13. ఆహా! ఏమి నా భాగ్యం! [ ]
(ఇది ఏ రకమయిన వాక్యమో గుర్తించండి.)
(A) సందేహార్థకం
(B) నిషేధార్థకం
(C) ప్రశ్నార్థకం
(D) ఆశ్చర్యార్థకం

**14.** దయచేసి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటండి. [ ]

(ఇది ఏ రకమయిన వాక్యమో గుర్తించండి.)

(A) ప్రార్థనార్థకం (B) ఆశ్చర్యార్థకం

(C) సంభావనార్థకం (D) సామర్థ్యార్థకం

ఈ క్రింది జాతీయాలను ఏ సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి.

**15.** శ్రీరామరక్ష :- ..........................................................................................

..........................................................................................

**16.** కాలధర్మం చెందుట :- ..........................................................................................

..........................................................................................

**17.** తునాతునకలు :- ..........................................................................................

..........................................................................................

ఈ క్రింది పదాలతో వాక్యప్రయోగం చేయండి.

**18.** ఉన్నదంతా ఊడ్చుకుపోవడం :- ..........................................................................................

..........................................................................................

**19.** పొట్ట చేతపట్టుకొను :- ..........................................................................................

..........................................................................................

**20.** గుండెలు బరువెక్కడం :- ..........................................................................................

..........................................................................................